గుర్తు తెలియని పదార్థం తిని ఇద్దరు మృతి

నరేందర్ మృతదేహం

వెంకటేశ్ మృతదేహం

మలక్‌పేట, నవంబర్ 28: గుర్తు తెలియని పదార్థం తిని ఇద్దరు మృతి చెందిన సంఘటన మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని సలీంనగర్ పార్కు వద్ద జరిగింది. ఎస్ఐ సురేశ్ కథనం ప్రకారం.. బుధవారం సాయంత్రం సలీంనగర్ పార్కు వద్ద ఇద్దరు వ్యక్తులు చనిపోయి ఉండటాన్ని గమనించిన స్థానికులు డయల్ 100కు సమాచారం అందించారు. వారు మలక్‌పేట పోలీసులను అప్రమత్తం చేయగా.. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ సురేశ్ మృతదేహాలను పరిశీలించగా.. జీహెచ్ఎంసీ చెత్తవాహనంపై పనిచేసే లేబర్ అంబర్‌పేటకు చెందిన వెంకటేశ్(35)గుర్తించారు. అదేవిధంగా మరో వ్యక్తి మూసారాంబాగ్ సంజీవయ్యనగర్‌కు నరేందర్(45) లేబర్‌గా గుర్తించారు. ఇద్దరు కలిసి బుధవారం సాయంత్రం సలీంనగర్ పార్కు వద్ద ఏదో గుర్తు తెలియని పదార్థాన్ని తిని చనిపోయారని స్థానికులు తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. పోస్టుమార్టం నివేదిక వస్తే గానీ ఏం తిని చనిపోయారనేది తెలుస్తుందని, పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

ఫెడరల్ బ్యాంక్
YOUR PERFECT BANKING PARTNER
LCRD/హైదరాబాద్ డివిజన్: ఇం.నెం. 8-3-903/10, ప్లాట్ నెం. 20, 4వ అంతస్తు, GVR లెజెండ్, నాగార్జున నగర్ కాలనీ, ఎల్లారెడ్డిగూడ, హైదరాబాద్-500 073.
ఇమెయిల్: hydlcrd@federalbank.co.in | CIN: L65191KL1931PLC000368

LCRDHYD/SBD/SN - 52/SAS/2024-25 — 28 నవంబర్, 2024.

ప్రైవేట్ ప్లేటి ద్వారా అమ్మకం వాయిదా

నమస్తే తెలంగాణ మరియు ది హిందు దినపత్రికల్లో 29-10-2024న ప్రచురించబడిన సయ్యద్ అబ్దుల్ సమద్ సయ్యద్ @ అబ్దుల్ సమద్ సయ్యద్ A/c.లో జారీచేయబడిన రిఫరెన్స్ నెం. LCRDHYD/SBD/SN- 52/SAS/2024-25తో 25-10-2024 తేదీనాటి మా వేలం అమ్మకం ప్రకటనను చూడండి. సదరు ప్రకటనలో **29-11-2024న మ॥ 12.00 గం.కు** నిర్వహించబడు సెక్యూరిటీ ఆస్తి వేలంను **23-12-2024న మ॥ 12.00 గం.కు** వాయిదా వేయబడినది. **25-10-2024** తేదీనాటి అమ్మకం ప్రకటనలో తెలిపిన అన్ని ఇతర నియమ నిబంధనలలో ఎట్టి మార్పు లేదు.

తేది: 28 నవంబర్, 2024
ప్రదేశం: హైదరాబాద్

ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్ తరపున
అధీకృత అధికారి SARFAESI చట్టం క్రింద

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర
భారత సర్కార్ కా ఉద్యమ్
एक परिवार एक बैंक

కాచిగూడ శాఖ: కుల్‌కర్ణి, వి.ఎస్. రోడ్, 3-2-843, కాచిగూడ స్టేషన్ రోడ్, మహాలక్ష్మి నిలయం, కాచిగూడ, హైదరాబాద్-500 027.
ప్రధాన కార్యాలయం: లోక్‌మంగల్, 1501 శివాజీనగర్, పూణె-5.

స్వాధీనతా ప్రకటన
(రూల్ 8(1) (స్థిరాస్తుల కొరకు)

దిగువ సంతకందారు **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీతలు **మెసర్స్. బ్లూస్కిన్ క్లాతింగ్ Co.**, యజమానులు **శ్రీమతి దామిని నందూరి మరియు శ్రీమతి పాశం కమలా బాయి** వారికి **19-06-2024 తేదీనాటి డిమాండ్ నోటీసు** జారీ చేసి నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 1,53,38,983/- (ఒక కోటి యాభై మూడు లక్షల ముప్పై ఎనిమిది వేల తొమ్మిది వందల ఎనభై మూడు రూపాయలు మాత్రమే)** ప్లస్ డిఫాల్ట్ తేదీనుండి అమలవుతున్న రేటున లెక్కించని వడ్డీని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు.

రుణగ్రహీతలు సదరు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **25-11-2024**న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత, హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు పైన తెలిపిన సదరు మొత్తం కొరకు **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర** యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

బ్యాంకుకు తనఖా పెట్టబడిన మరియు బ్యాంకుచే స్వాధీనం చేసుకోబడిన ఆస్తుల వివరాలు దిగువ తెలియజేయడమైనవి:

ఆస్తి వివరాలు

శ్రీమతి పాశం కమలా బాయి పేరున కలిగి ఉండి, నల్లగుట్ట, సికింద్రాబాద్ వద్ద 3వ అంతస్తులో 1032 చ.అ. గ్రౌండ్ ఫ్లోర్‌లో 970 చ.అ. బిల్టప్ ఏరియా కలిగిన 1/3 భూమి అవిభాజ్య వాటా కలిగిన ప్లాట్ నెం. 636పై ఇం.నెం. 2-4-550 వద్ద నివాస ఆస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 40-ఎ, **దక్షిణం:** రోడ్, **తూర్పు:** ప్లాట్ నెం. 637, **పడమర:** ఇం.నెం. 2-4-550 యొక్క మిగిలిన పోర్షన్.

తేది: 25-11-2024
ప్రదేశం: హైదరాబాద్

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర.

సంధ్య కన్‌స్ట్రక్షన్స్ యజమాని శ్రీధర్‌రావుపై కేసు

గచ్చిబౌలి ప్లాట్ కబ్జా, రాయదుర్గంలో చెరువులో మట్టి డంపింగ్‌కు పాల్పడుతున్నాడంటూ ఫిర్యాదులు

సంధ్య కన్‌స్ట్రక్షన్స్ యజమాని శ్రీధర్‌రావు అనుచరులు కూల్చివేసిన ప్లాట్

సిటీబ్యూరో, నవంబర్ 28(నమస్తే తెలంగాణ)/శేరిలింగంపల్లి: సంధ్య కన్‌స్ట్రక్షన్స్ ఎండీ సరనాల శ్రీధర్‌రావుపై మరో రెండు కేసులు నమోదయ్యాయి. గచ్చిబౌలిలోని ఓ ప్లాట్‌లోకి అక్రమంగా చొరబడి, అందులో ఉన్న సామగ్రిని ధ్వంసం చేసి ప్లాటు కబ్జాకు యత్నించడంతో గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. కేసుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. శేరిలింగంపల్లి మండల పరిధిలోని గచ్చిబౌలి సర్వే నంబర్ 124, 125లలోని ఎఫ్‌సీఐ కాలనీలోని ప్లాట్ నంబర్ 84లో 700 గజాల స్థలాన్ని గత కొన్నేండ్ల కిందట కొనుగోలు చేసిన ఉమాదేవరాజు అనే మహిళ, అప్పటి నుంచి పొజిషన్‌లో ఉన్నది. కాగా, ఈ స్థలం మీద కన్నేసిన సంధ్య కన్‌స్ట్రక్షన్స్ ఎండీ శ్రీధర్‌రావు గతంలో పలుమార్లు కబ్జాకు యత్నించాడు. దీంతో ఉమాదేవరాజు తన ప్లాట్‌లో రేకుల ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, వాచ్‌మన్ గదిని నిర్మించడంతోపాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసింది. కాగా, ఈనెల 26న అక్రమంగా ప్లాట్‌లోకి ప్రవేశించిన శ్రీధర్‌రావు అనుచరులు వెంకటేశ్, సాయికుమార్‌రెడ్డిలు సీసీ కెమెరాల వైర్లను కట్ చేసి, వాచ్‌మన్‌ను బెదిరించి, వాచ్‌మన్ గదితోపాటు ఫెన్సింగ్‌ను కూల్చివేశారు. దీంతో విషయం తెలుసుకున్న ఉమాదేవరాజు ఈనెల 27వ తేదీన గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు శ్రీధర్‌రావు, అతడి అనుచరులు వెంకటేశ్, సాయికుమార్‌రెడ్డిపై బీఎన్ఎస్ సెక్షన్ 329/3, 324/4, 351/2, రెడ్‌విత్ 3,5 కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భగీరథ చెరువులో మట్టి డంపింగ్..

శేరిలింగంపల్లి మండల పరిధిలోని నానక్‌రాంగూడ భగీరథ చెరువులో మట్టి డంపింగ్ చేసి చదును చేసి చెరువును పూడ్చిన సంధ్య కన్‌స్ట్రక్షన్స్ ఎండీ శ్రీధర్‌రావుపై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. భగీరథ చెరువును ఆక్రమించేందుకు కొంతకాలంగా పలువురు ప్రయత్నిస్తుండటంతో హైడ్రా అధికారులు ఈ చెరువుపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో ఈ నెల 26వ తేదీ తెల్లవారు జామున 3గంటల ప్రాంతంలో భగీరథ చెరువులో మట్టి డంపింగ్ చేస్తున్న విషయాన్ని గమనించిన హైడ్రా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్, ఇరిగేషన్ అధికారులు మట్టిని చదును చేస్తున్న జేసీబీ యజమాని దున్నపోతుల సురేశ్‌ను పట్టుకుని రాయదుర్గం పోలీసులకు అప్పగించారు. విచారణలో సంధ్య కన్‌స్ట్రక్షన్ సంస్థ మట్టిని డంపింగ్ చేయించి, చదును చేయిస్తుందని జేసీబీ యజమాని చెప్పడంతో సంధ్య కన్‌స్ట్రక్షన్స్ ఎండీ శ్రీధర్‌రావుతోపాటు వెంకటేశ్వరరావు, సుంకర వీర వెంకట సత్యనారాయణ మూర్తి మణికంఠల మీద రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

అధికారాలున్నప్పటికీ ఎందుకు..!

ఓఆర్ఆర్ లోపల చెరువులు, ప్రభుత్వ స్థలాలు, పార్కుల ఆక్రమణలపై తమ నిఘా ఉంటుందని చెప్పిన హైడ్రా ఇప్పుడు అదే దిశగా ముందుకు పోతున్నది. ఆక్రమణలు జరిగాయంటూ తమ కార్యాలయానికి ఫిర్యాదులు వచ్చిన తర్వాత వాటిపై క్షేత్రస్తాయిలో పర్యటించి విచారణ చేపడుతున్నారు. బుధవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ తన బృందంతో కలిసి ఏడు చెరువులను సందర్శించారు. చెరువుల వద్ద ఆక్రమణలపై స్థానికులు ఇచ్చిన ఫిర్యాదులు అక్కడి పరిస్థితులను వివరంగా తెలుసుకున్న కమిషనర్ విచారణ చేపడుతామన్నారు. చెరువుల పరిరక్షణలో భాగంగా హైడ్రాకు మున్సిపల్ చట్టం ప్రకారం అన్ని అధికారాలు సంక్రమించాయి. ఇందులో ప్రభుత్వ ఆస్తులు ఎవరైతే ఆక్రమణలకు పాల్పడుతున్నారో వారిపై చర్యలు తీసుకోవడం, ఆక్రమణలని తేలితే వాటిని తొలగించడం వంటివి ఉన్నాయి. భగీరథమ్మ చెరువులో మట్టి డంపింగ్ చేస్తూ చదును చేస్తున్న వ్యక్తిని గమనించిన హైడ్రా డీఆర్ఎఫ్ బృందం ఈ విషయాన్ని ఇరిగేషన్ అధికారులకు కూడా తెలిపారు. ఎక్కడైనా ఆక్రమణలు జరుగుతున్నాయని తేలితే హైడ్రా స్వయంగా ఫిర్యాదు చేయడానికి అధికారాలు ఉన్నప్పటికీ అలాకాకుండా సంబంధిత శాఖ అధికారులతో ఫిర్యాదులు చేయించడం ఏంటని మున్సిపల్, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు అంటున్నారు. చెరువులు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై గతంలో హైడ్రా పోలీసులకు వాటి పరిధస్లు ఇచ్చిన అధికారులపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి వారిపై కేసులు పెట్టేలా చేసింది. ఆ సమయంలో హైడ్రాకు అన్ని అధికారాలు లేవు. ఇటీవల ఆర్డినెన్స్ వచ్చిన తరవాత హైడ్రా ఒక వ్యవస్థగా చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలో హైడ్రా నేరుగా ఫిర్యాదు చేయడానికి వస్తున్న ఇబ్బందులేంటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదే విషయంపై ఒక హైడ్రా అధికారిని సంప్రదిస్తే ఎక్కడైతే ఆక్రమణలు జరుగుతాయో వాటిపై సంబంధిత స్థానిక అధికారులతో ఫిర్యాదు చేయించడం సాధారణమని, దీనిపై లోతుగా చూడాల్సిన పని లేదంటూ వ్యాఖ్యానించారు. అయినప్పటికీ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు మాత్రం తమను కోర్టుల చుట్టూ తిప్పడానికే ఇలా చేస్తున్నారంటున్నారు.

తండ్రి మందలించాడని ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

బంజారాహిల్స్, నవంబర్ 28: ఫ్రెండ్స్‌తో కాలక్షేపం చేస్తూ చదువుపై శ్రద్ధ చూపడంలేదని తండ్రి మందలించడంతో మనస్థాపానికి గురైన ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. ఫిలింనగర్ పోలీసులు తెలిపిన ప్రకారం..మహబూబ్‌నగర్ జిల్లా షర్పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ షేక్‌పేట సమీపంలోని సీతానగర్‌లో నివాసం ఉంటూ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. నాలుగేళ్ల కిందట భార్య చనిపోవడంతో కొడుకు వెంకటేశ్, కుమార్తె నందిని(16)తో కలిసి ఉంటున్నాడు. కాగా, రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న నందిని గత కొన్నిరోజులుగా కాలేజీకి వెళ్తున్నానని చెప్పి బయటకెళ్లి స్నేహితులతో కాలక్షేపం చేస్తూ చదువుపై దృష్టి పెట్టడంలేదు. విషయం తెలుసుకున్న తండ్రి కుమార్తెను మందలించాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన నందిని ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ముగించుకుని ఇంటికి వచ్చిన తండ్రి శ్రీనివాస్‌కు ఉరేసుకున్న కుమార్తె మృతదేహం కనిపించింది. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

తన కొత్తకారు రిజిస్ట్రేషన్ కోసం హైదరాబాద్‌లోని ఆర్టీఏ ఆఫీసుకు సినీ నటుడు నాగార్జున రావడంతో అక్కడ సందడి నెలకొన్నది. కొత్త టయోటా లెక్సస్ వెహికల్ రిజిస్ట్రేషన్ కోసం నాగార్జున వచ్చారు. ఈ సందర్భంగా జేటీసీ రమేశ్‌తోపాటు అధికారులు నాగార్జున కార్‌కు సంబంధించిన డాక్యుమెంటేషన్ పూర్తి చేసి నంబర్ కేటాయించారు. *-సిటీబ్యూరో, నవంబర్ 28(నమస్తే తెలంగాణ)*

ఆటో చోరీ కేసులో బావ, బామ్మర్ది రిమాండ్

హిమాయత్‌నగర్, నవంబర్ 28: పాత కక్షలను మనస్సులో పెట్టుకున్న ఓ యువకుడి ఆటోను చోరీ చేసిన కేసుల్లో బావ, బామ్మర్దిలు కటకటాల పాలయ్యారు. ఈ ఘటన నారాయణగూడ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. గురువారం నారాయణగూడ పీఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇన్‌స్పెక్టర్ యు.చంద్రశేఖర్, డీఐ నాగార్జున, డీఎస్సై వెంకటేశ్‌తో కలిసి సుల్తాన్ బజార్ ఏసీపీ శంకర్ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. జార్ఖండ్ రాష్ట్రంలోని గిరిదిహ్ జిల్లా, సంపచనాయత్ ప్రాంతానికి చెందిన పింటు విశ్వకర్మ(29) 2021లో జీవనోపాధి కోసం నగరానికి వచ్చి రాంకోఠిలో ఓ అద్దె ఇంట్లో ఉంటూ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. జార్ఖండ్‌లోని కక్ని గ్రామానికి చెందిన జితేందర్ యాదవ్ సైతం ఆటోడ్రైవర్. అతడు రాంకోఠిలోనే అద్దె ఇంట్లో ఉంటున్నాడు. గతంలో పింటుకు, జితేందర్ యాదవ్‌కు మధ్య గొడవలు జరిగాయి. పింటుకు ఏ విధంగానైనా నష్టం చేయాలని జితేందర్ యాదవ్ మనసులో పెట్టుకుని హైటెక్ సిటీలో నివాసం ఉండే ఆటోడ్రైవర్ అతని బామ్మర్ది బబ్లు కుమార్‌కు చెప్పి పథకం పథకం ప్రకారం పింటు ఆటోను చోరీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈనెల 23న రాత్రి టీఎస్ ఎల్ఐయూడీ 0018 నంబర్ గల ఆటోను పింటు తన ఇంటి ముందు పార్కు చేశాడు. దీంతో జితేందర్‌యాదవ్ అదే రోజు రాత్రికి అతని బామ్మర్దిని పిలిపించి ఆటోను చోరీ చేశాడు. పింటు ఆటో కన్పించకపోవడంతో ఆందోళన చెంది ఈనెల 27న నారాయణగూడ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. క్రైం పోలీసులు కేసు నమోదు చేసుకుని ఆటో ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ ఫుటేజీలను పరిశీలించగా.. జితేందర్‌యాదవ్, బబ్లు కుమార్ కలిసి ఆటోను చోరీ చేసినట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసుకుని విచారించగా చేసిన నేరాన్ని ఒప్పుకున్నారు. వారి వద్ద నుంచి ఆటోను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ శంకర్ తెలిపారు. డీఎస్సై వెంకటేశ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

డ్రైనేజీలో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

శేరిలింగంపల్లి, నవంబర్ 28: ఐటీ కారిడార్‌లోని డ్రైనేజీలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ పరిధిలోని బ్రాడ్‌కాం సాఫ్ట్‌వేర్ సంస్థ ముందున్న డ్రైనేజీ కాలువ వద్దకు ఈ నెల 27న మధ్యాహ్నం ఓ గుర్తు తెలియని వ్యక్తి మూత్ర విసర్జనకు వెళ్లాడు. ఓపెన్ డ్రైన్ కావడంతో జారి కాలువలో పడిపోయాడు. తీవ్రంగా గాయపడి అందులోనే మృతిచెందాడు. కాగా, ఈ విషయాన్ని ఎవరు గమనించకపోవడంతో గురువారం స్థానికులు మురుగు కాలువలో మృతదేహాన్ని గుర్తించారు. పోలీసులకు సమాచార అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుడికి సుమారు 40 నుంచి 45 ఏండ్ల వయస్సు ఉంటుందని, మృతుడికి సంబంధించిన ఎలాంటి ఆచూకీ లభించలేదని, కాలువలో పడిపోయిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డయినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

హుడా లేఅవుట్‌లో పార్క్ లేదు

సిటీబ్యూరో, నవంబర్ 28(నమస్తే తెలంగాణ): బంజారాహిల్స్‌లోని హుడా హైట్స్ లేఅవుట్ విషయంలో స్థానికులు లేవనెత్తిన అనుమానాలకు హెచ్ఎండీఏ అధికారులు స్పందించారు. 12 ఎకరాల విస్తీర్ణంలో రెండో దశ లేఅవుట్‌కు ఏర్పాట్లు చేస్తుండగా... ఇందులో కొన్ని ప్లాట్లను విక్రయించేందుకు హెచ్ఎండీఏ సన్నాహాలు చేస్తున్నది. అయితే 1993లోనే హైదరాబాద్ రెవెన్యూ అధికారులు హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి భూములను కేటాయించారని, అందులో భాగంగా నిర్మించిన లేఅవుట్‌ను మొదటి దఫా వేలం వేయగా, మిగిలిన ప్లాట్లను విక్రయించేందుకు వీలుగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. ఇందులో స్థానికులు చెబుతున్నట్లుగా పార్క్ స్థలం లేదని హెచ్ఎండీఏ ఆమోదిత లేఅవుట్‌లో ప్లాట్లుగానే ఉందని, దాని ప్రకారమే రోడ్లు, డ్రైనేజీ, ఇతర సౌకర్యాల కోసం డెవలప్‌మెంట్ కార్యక్రమాలను చేపట్టినట్లుగా హెచ్ఎండీఏ పేర్కొంది.

అగ్గువకు కెమెరా.. డబ్బులు లాగేసిన నిందితుడు

మన్సూరాబాద్, నవంబర్ 28: తక్కువ ధరలో కెమెరా ఇప్పిస్తామంటూ నమ్మించి ఓ వ్యక్తి నుంచి ఆన్‌లైన్‌లో డబ్బులు కాజేసిన సంఘటన ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. మన్సూరాబాద్, కాస్మోపాలిటన్ కాలనీకి చెందిన బొడ్డుపల్లి జానకిరాములు(32) వృత్తిరీత్యా ఫొటోగ్రాఫర్‌గా పని చేస్తున్నాడు. ఓ గుర్తు తెలియని వ్యక్తి 2024 అక్టోబర్ 29న జానకిరాములుకు ఫోన్ చేసి ఎఫ్ఎక్స్-3 సోనీ కెమెరా తక్కువ ధరలో ఇస్తామని చెప్పాడు. అత్యాధునిక కెమెరా కేవలం రూ.75వేలకు వస్తుండటంతో కెమెరాను తీసుకునేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. కెమెరాను పంపించాలని కోరగా విదేశాల నుంచి షిప్‌లో వస్తుందని ముందస్తుగా రూ.20వేలు పంపాలని కోరాడు. మాటలను నమ్మిన జానకిరాములు అతడు పంపిన క్యూఆర్ కోడ్‌కు డబ్బులను ట్రాన్స్‌ఫర్ చేశాడు. కొద్ది సేపటికి మళ్లీ ఫోన్ చేసి మరో రూ.25వేలు పంపాలని తెలుపడంతో మళ్లీ డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేశాడు. మరో రూ.10వేలు పంపాలని ఒత్తిడి చేయడంతో ఇందులో ఏదో మోసం ఉందని జానకిరాములు గ్రహించాడు. కెమెరా కోసం ఒత్తిడి చేయగా.. ఎదుటి వ్యక్తి నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో ఎల్బీనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

నాగరాజు(ఫైల్)

మేడ్చల్, నవంబర్ 28: రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో గురువారం జరిగింది. మండల పరిధిలోని రావల్‌కోల్ గ్రామానికి చెందిన నాగరాజు(34) రాజబొల్లారం గ్రామంలో ఉన్న మోనార్క్ కంపెనీలో పని చేస్తున్నాడు. ప్రతి రోజు మాదిరిగానే గురువారం ఉదయం 6 గంటలకు కంపెనీకి పూడూరు మీదుగా వస్తుండగా పూడూరు చౌరస్తా వద్ద ఉన్న పెట్రోల్ బంక్ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న డీసీఎం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాగరాజు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ఏడాది కింద వివాహం జరుగగా, భార్య గర్భంతో ఉన్నది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★SLNS Jewellary Work: అన్ని బ్యాంకులు మరియు Pvt. Finance కంపెనీలలోని మీ Gold విడిపించి, ప్రస్తుత మార్కెట్ ధరకు కొనబడును. Ph: 6309617426. NT-339397

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326601

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, వీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-339312

KRANTHI HOME SOLUTIONS

★ALL CIVIL WORKS Interior, Exterior Painting, Spray Wood Polish Work, Pop False Ceiling Work, Professional Water Proofing Service 9 to 10 years Warranty & Guarantee Plumbing Work, Tiles Work, Carpenter Work, Electrician Work, Marble Polishing Services, Cement and Brick, Artist & Gadapamuggulu, Pest Control, Chedala Nivarana. Contact: B.Raju, 9394785612, 8374282547. NT-339329

PLOT FOR SALE

★DTCP Approved Layout Kadthal Fourth City పరిధిలో గజం: 8,000/- only. Contact No: 6300902677. RRRకి లోపల. NT-326812

★కేవలం 2 లక్షలు 121 గజాల ప్లాట్. డౌన్ పేమెంట్ 51 వేలు, EMI 6 వేలు 25 నెలలు. మహోగని మరియు అంజీరా మొక్కలతో @ నారాయణఖేడ్. 9182841420. NT-326810

LAND FOR SALE

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుక్కుగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 9949165733. NT-335192

HOUSE FOR SALE

★Kompally Triplex New Villa. Gated Community Near NCL Cly. 238 Sq.Yds. 5BHK 3545 Sft., N/E-Int. Lift @ 3.60 Cr. Ph: 9440631039. NT-338969

WANTED

★రియల్ ఎస్టేట్ అనేది మహిళలకు భగవంతుడు కల్పించిన ఒక వరం. ఎటువంటి పెట్టుబడి లేకుండా సాఫ్ట్‌వేర్ జీతంతో సమానంగా డబ్బు సంపాదించాలని అనుకుంటున్నారా? నా పరిచయం మీ జీవితాన్ని మార్చవచ్చు. ప్రయత్నిస్తే తప్పులేదుగా!! Ph: 9963028612. NT-339332

★ఫుట్‌కేసర్‌లోగల ఇన్విన్సిబుల్ US ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిట్టర్స్ 2, రోలింగ్ ఆపరేటర్లు 2, గ్యాస్ కట్టర్లు 2, సా వెల్డర్లు 2, ఆర్క్ వెల్డర్లు 2, గ్రైండర్లు 2, పెయింటర్లు 2, బ్లాస్టర్లు 2, హైడ్రా ఆపరేటర్లు 2, ఎలక్ట్రికల్ మరియు మెకానికల్ మెయింటెనెన్స్ టెక్నీషియన్ 1, టర్నర్ 1, సహాయకులు 11, మెకానికల్ ఇంజినీర్లు, సివిల్ ఇంజినీర్లు 2, సైట్ సూపర్‌వైజర్లు 2, మాసన్లు 5, కార్పెంటర్లు 4, స్టీల్ ఫిక్సర్లు 4, ప్లంబర్లు 2, ఎలక్ట్రీషియన్లు 2, క్రేన్ ఆపరేటర్లు 2, హెవీ ఎక్విప్‌మెంట్ ఆపరేటర్లు 3, సర్వేయర్లు 2, కూలీలు 15, క్రిమినల్ న్యాయవాది మరియు సివిల్ అకౌంట్స్ మేనేజర్, పర్సనల్ అసిస్టెంట్ ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి: 9553111111, 9849010002, 9550727102. NT-339335

CHANGE OF NAME

★I, GYANESHWAR ENGLE, S/o. Tukaram, R/o. 1-3-30 Budwel, Rajendranagar, R.R. Dist.-500 030 have Changed My Name to DNYANESHWAR TUKARAM INGALE. NT-39484

★I, M SURAJ, S/o. M Gavaraj, R/o. 2-2-186/1, 2nd Floor, Vijayapuri Colony, Uppal, Medchal-Malkajgiri District, Telangana State-500 039 have Changed My Name to M EMMANUEL for all purposes. NT-12493

★I, VARAPRASAD KAMMA, S/o. Venkata Rao Kamma, Aged 48 years, Residing at H.No. 1-2-44/124 NP, RTC Colony, Near Saket Water Tank, Yellareddyguda, Kapra, Secunderabad, Hyderabad, Telangana-500 062. Here by declare that I have Changed